# 8

# 1 సమూయేలు: రాజ్యం స్థాపించబడింది

**చదువవలసిన అధ్యాయాలు:** 1–4, 7–13, 15–18, 20, 21, 23–25, 27, 28, 31.

**శీర్షిక**

1 సమూయేలు గ్రంథం సమూయేలు పేరున పిలువబడింది, సమూయేలు చివరి న్యాయాధిపతి, అతడు గొప్పవాడై కింగ్ మేకర్‌గా (మొదటి యిద్దరు రాజులను: సౌలు, దావీదులను అభిషేకించినవాడైయున్నాడు). అసలు, 1, 2 సమూయేలులు, 1 రాజులు అనే ఒక గ్రంథం ఉండేది. క్రీ.పూ. రెండవ శతాబ్దంలో సెప్టూజెంట్ తర్జుమా చేయబడినప్పుడు, ఈ పుస్తకాలు విభజింపబడ్డాయి. "సమూయేలు" అంటే "దేవుడు వినెను" అని అర్థం (1:20).

**పూర్వ చరిత్ర**

న్యాయాధిపతుల ఏలుబడినుండి రాజుల ఏలుబడికి ఈ గ్రంథం మార్పును చూపుతుంది. ప్రధాన యాజకుడైన ఏలీ, సమూయేలు అను యిద్దరును న్యాయాధిపతులైయుండిరి (4:18; 7:15). సమూయేలు గొప్పవాడు. యాజకుడు, న్యాయాధిపతియై ఉండడానికి తోడు, అతడు తొలి నోటి మాటల ప్రవక్తగా తెలియబడ్డాడు (3:20, 21; 4:1ఎ).

ఏదియెలాగున్నా, సకల జనుల మర్యాదచొప్పున తమకు రాజు కావాలని జనులు కోరారు (8:5). ఇది సమూయేలును (భక్తిహీనులైన అతని కుమారులను) త్రోసివేయడమే కాదు సర్వాధికారియైన దేవునే వారు నిరాకరించారు (8:7). భూసంబంధమైన రాజు ఉంటే వచ్చే పర్యవసానాలను గూర్చి జనులు హెచ్చరింపబడ్డారు, గాని వారికి రాజే కావాలని కేకలు వేశారు (8:10–22). లభ్యమైన శ్రేష్ఠమైనవాటిని దేవుడు వారికి దయ చేయనుద్దేశించాడు.

ఈ రచనలో ఎక్కువ భాగం సౌలు ఏలుబడిని గూర్చి చెప్పబడింది. సౌలు ఇశ్రాయేలీయులందరిపై తొలి రాజుగా సమూయేలుచే నియమింపబడ్డాడు. కాని త్వరలోనే అతడు గర్విష్ఠుడైన ఏలికయై, దేవుని ఆజ్ఞలకు సంబంధించియు తన యిష్టముచొప్పున జరిగించుకొనగలనని అతడు తలంచాడు. దేవుడు అతనిని రాజుగా నిరాకరించాడు. తరువాత రాజుగా ఉండే ఎదురు చూపులో సమూయేలుచే యువకుడైన దావీదు

అభిషేకింపబడ్డాడు. ఈ రచనలోని చివరి భాగంలో సౌలు యొక్క పతనం దావీదు యొక్క అభివృద్ధి వర్ణింపబడింది. (దావీదు కీర్తనలలో ఎక్కువ భాగం అతడు యిబ్బందిలో ఉన్నప్పుడు వ్రాసినవే; కీర్తన 37ను గమనించు.) సౌలు ఆత్మహత్య చేసికొన్న విషాదకరమైన పరిస్థితిలో ముగించబడింది.

ఈ రచనలో ఎక్కువ భాగము సమూయేలు వ్రాసియుండవచ్చు (10:25; 1 దిన వృత్తాంతములు 29:29 గమనించు). ఒకవేళ అతడు వ్రాసియుంటే, తన మరణానంత రానికి సంబంధించిన (25:1) భాగం మరొకనివలన వ్రాయబడియుండాలి. ప్రవక్తలైన నాతాను, గాదుల్లో ఎవరో అయ్యుండవచ్చు (1 దినవృత్తాంతములు 29:29).

**అవుట్‌లైన్**

I. సమూయేలు గొప్ప కింగ్ మేకర్ (1–8).
  A. సమూయేలు ఆరంభ జీవితం (1–3).
    1. సమూయేలు జననం (1:1–2:11).
    2. ఏలీ పతనము సమూయేలు ఎదుగుదల తారతమ్యం (2:12–36).
    3. సమూయేలు ప్రవక్తగా పిలువబడడం (3).
  B. మరొక చక్రము (4–7).
    1. ఫిలిష్తీయులచే అణచివేత (4:1–7:2).
    2. మారుమనస్సు విడుదల (7:3–17). సమూయేలు న్యాయాధిపతి.
  C. సమూయేలు నిరాకరింపబడ్డాడు; జనులు రాజును కోరారు (8).

II. ఇశ్రాయేలీయులందరి మీద తొలి రాజు: సౌలు (9–31).
  A. సౌలు అభిషేకింపబడ్డాడు, సమూయేలు పదవి విరమణ చేశాడు (9–12).
  B. సౌలు పతనం (13–15).
  C. దావీదు అభివృద్ధి (16:1–18:9).
  D. దావీదు హింసింపబడడం (18:10–27:12), సమూయేలు మరణం (25:1).
  E. సౌలు చివరి దినాలు, మరణము (28–31).

**మొదటి సమూయేలునుండి పాఠాలు**

మంచి మనిషిగా చెడ్డ తండ్రిగా ఉండే అవకాశముంది. ఏలీ దీనికి ఒక ఉదాహరణ (2:12, 17, 22). తన కుమారులు చేసేవాటిని అతడు పట్టించుకున్నట్టు లేదు. వారి చర్యల విషయంలో ఏమైనా చేయడానికి అతడు బహు దీర్ఘ కాలం వేచియున్నాడు. వారిని క్రమశిక్షణలో ఉంచడానికి అవసరమైనంత స్థిరంగా ఉండలేదు (3:13). మరొక ఉదాహరణ సమూయేలు (8:2, 3). మేలైన పనులు చేయడంలో నిమగ్నమైయుండి,

తన పిల్లలను పట్టించుకొనడంలో అలక్ష్యం చేసినట్టున్నాడు.

సౌలు “స్వయంగా అవివేకిగా” చేసికొన్నవారికి మాదిరియైయున్నాడు (26:21). అతడు కనీసం భయంకరమైన తప్పులు చేశాడు: సహనం లేనివాడయ్యాడు (13), దుడుకైన పనులు చేశాడు (14), స్వేచ్ఛాచిత్తుడైయున్నాడు (15), అసూయ (18:8, 9), చివరి సంపూర్ణమైన అవిధేయత (28), మరియు ఆత్మహత్య (31:4). నిజమైన మారుమనస్సు, జీవితంలో మార్పు లేకుండ, “నేను పాపం చేశాను” అనడం ఒకనికి సాధ్యమే (26:21).

దేవుడు పై రూపాన్ని లక్ష్యపెట్టడు, ఆయన హృదయాన్ని చూస్తారు (16:7). “తన హృదయానుసారుడైన” సేవకుని దేవుడు కోరుకుంటాడు (13:14; అపొస్తలుల కార్యములు 13:22ను గమనించు).

క్రొత్త నిబంధనలో, యేసు క్రీస్తనబడ్డారు. “అభిషిక్తుడుకు” గ్రీకులో “క్రీస్తు” అని అంటారు. దానికి పాత నిబంధన పదం “మెస్సీయా”; ఈ మాట తొలిసారిగా 2:10లో కన్పిస్తుంది. యాజకులు, ప్రవక్తలు అనేవారికి అభిషేకం జరిగేది. అందులో అత్యంత ప్రాముఖ్యమైనది రాజులు అభిషేకముచేత ప్రత్యేకపరచబడేవారు (10:1; 16:13). సౌలు “యెహోవాచేత అభిషేకము నొందినవాడు” అని పిలువబడ్డాడు (24:6; 26:9, 11), అక్షరార్థంగా “The Lord Messiah.” యూదులు మెస్సీయా కొరకు చూచినప్పుడు, మరి యితరమైన దేనికంటెను రాజు కొరకు ఎదురు చూచారు.

## శూరునితో పోరాడడంలో గుర్తుంచుకొనవలసిన ఏడు సంగతులు (1 సమూయేలు 17)

మన జీవితాల్లో మనం ఎదుర్కొనవలసిన శూరులుంటారు: ప్రజలు, ఒత్తిడులు, వ్యాకులతలు, భయాలు. అనేకులకు శూరులుగా కనబడినవారు, నీకు అలా కనబడక పోవచ్చు. కాని నాకు అది నిజం – ఎదుర్కొనవలసియుంటుంది.

జీవితపు గొల్యాతులను మనం ఎలా ఓడించగలం? గొల్యాతులతో యుద్ధం చేయడంలో 1 సమూయేలు 17నందు మనం ఏడు సంగతులను గుర్తుంచుకోవాలి.

I. నీవు ఎదురు చూడనప్పుడు గొల్యాతులు ప్రత్యక్షమౌతారు.
   A. గొల్యాతుతో పోరాడడానికి కాదు, దావీదు తన సహోదరులను చూడ వచ్చాడు.
      1. గొల్యాతు ఇశ్రాయేలు సైన్యంతో సవాలు చేస్తున్నాడు (17:1–11, 16).
      2. దావీదు తన సహోదరులను చూడ వచ్చాడు (17:12–19).
      3. దావీదు అక్కడికి వచ్చినప్పుడు, అతడు గొల్యాతును చూస్తాడు (17:20–23).

B. నేడో, రేపో నీవును గొల్యాతును ఎదుర్కోవచ్చు: నిశ్చయం కలిగియుండు.

II. గొల్యాతును విశ్వాసంతోగాని, భయముతోగాని ఎదుర్కోవచ్చు.

A. సైనికులకును, దావీదుకును మధ్య వ్యత్యాసాన్ని చూడు.

1. ఇశ్రాయేలు జనం భయపడ్డారు (17:24).
2. దేవుని నామం దూషింపబడుతుందని దావీదు కలతచెందాడు. గొప్ప బహుమానాలు వాగ్దానం చేయబడ్డాయి, అయితే దావీదు వాటియందు లక్ష్యముంచలేదు; తన దేవుని ఘనతయందు అతడు అక్కర కలిగియున్నాడు (17:25–27).

B. మన జీవితాల్లోని గొల్యాతుల విషయమై భయపడవచ్చు – లేదా దేవుని మహిమపరచే అవకాశాలుగా మనం వాటిని చూడవచ్చు.

III. నిన్ను నిరాశపరచడానికి ఎవడో ఒకడు సిద్ధంగా ఉంటాడు.

A. దావీదును నిరాశపరచడానికి చాలమంది ప్రయత్నించారు.

1. దావీదు సహోదరులు (17:28, 30).
2. సౌలు (17:31–37).
3. గొల్యాతు (17:43).

B. “నీవు చేయలేవు” అని జనులు అన్నప్పుడు ఆశ్చర్యపడవద్దు.

IV. నీ గొల్యాతును ఎదుర్కొనక ముందు నీవు సిద్ధపడాలి.

A. గొల్యాతు ప్రత్యక్షమైనప్పుడు, దావీదు సిద్ధంగా ఉన్నాడు. అతడు సంసిద్ధుడు:

1. సింహం, ఎలుగుబంటులతో పోరాడడం (17:34–36).
2. కాపరుల పొలంలో, ఒంటరితనంలో అతడు తన విశ్వాసాన్ని పెంచుకున్నాడు (17:37; అధ్యాయం 16 చూడు).

B. దేవుని సహాయముతో – చిన్న సమస్యలను విజయవంతంగా ఎదుర్కొనడంవలన పెద్ద సమస్యలను ఎదుర్కొనడానికి నీవు సిద్ధమైయుంటావు.

V. నీకు చేతనైనంతగా సిద్ధపడి; అటు తరువాత దేవుని మీద ఆధారపడు.

A. దావీదు నమ్మిక తనమీద కాదు, తన దేవుని మీద.

1. తన తర్ఫీదు మీద తనకు నమ్మకముంది (17:38, 39).
2. తన పరికరాల మీద తనకు నమ్మకముంది (17:40).
3. అన్నిటికి పైగా, తన దేవునియందు నమ్మికగలవాడైయున్నాడు.

ఎ. గొల్యాతు సవాలు (17:41–44).

బి. తన గొప్ప నమ్మికను దావీదు వ్యక్తపరచాడు (17:45–47).

B. నేడో, రేపో నీవు ఎదుర్కోబోయే గొల్యాతును ఒంటరిగా ఓడించలేవు. దేవునితో నీ సంబంధాలను పెంచుకో.

VI. గొల్యాతులు ఉంటే, వెంటనే వారిని ఎదుర్కో.

A. గొల్యాతును ఎదుర్కొనడానికి దావీదు పరుగెత్తాడు (17:48), మరియు విజయము వానిదే (17:49–51)!

B. నీ సమస్యలను ఎదుర్కోకుండ నీవు ఎంత జాగు చేస్తావో, అంత పెద్దగా అవి మారిపోతాయి.

VII. ఒక విజయము మరొకదానికి దారితీస్తుంది.

A. దావీదు విజయము యితరులకు సహాయపడింది – తనకు కూడ.

1. ఇశ్రాయేలు సైన్యానికి అప్పుడు మహా ధైర్యం వచ్చింది (17:51–53).
2. తరువాత యుద్ధాలకు అతని విశ్వాసము బలాన్ని చేకూర్చింది. దావీదుకు యిప్పుడు అనుభవముంది (17:54).

B. యుద్ధాన్ని జయించడానికి దేవుడు సహాయపడిన ప్రతిసారి, నీ హృదయంలో ఈ వాస్తవాన్ని నామాక్షరంగా రాసుకోవాలి. భవిష్యత్తు పోరాటాల్లో దీనికంటె బలమునిచ్చేది వేరొకటి ఉండదు!

ముగింపు

నీ జీవితం సమస్యలచేత చుట్టబడినప్పుడు, బలముకొరకు నీవు దేవునిమీద ఆనుకోవచ్చు. నీ పోరాటాలను ఎదుర్కొని జయించుటకు సిద్ధపడునట్లు అనుదినము నీ విశ్వాసాన్ని బలపరచుకో. ప్రతి విజయము తరువాత పోరునకు నిన్ను బలపరచుతుంది.